www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 డిసెంబర్ 2025
5
అన్నమయ్య

రాజంపేటను కమ్మేసిన పొగ మంచు

ప్రజాశక్తి-రాజంపేట : రాజంపేట పట్టణాన్ని శనివారం పొగ మంచు కమ్మేసింది. ఈ స్థాయిలో పొగ మంచు రావడం ఇది తొలిసారి. దట్టమైన పొగ మంచు రావడంతో పట్టణంలోని దారులన్నీ కనిపించక పోవడంతో వాహనదారులు లైట్ల సహాయంతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరైతే వెళ్లలేక వాహనాలను నిలుపుకున్నారు. ఉదయం 8 గంటలు అయినప్పటికీ పొగ మంచు ఏమాత్రం తగ్గలేదు. చాలా మంది వాహనదారులు అప్రమత్తంగా వెళ్తున్నారు. మనిషి దగ్గరకు వచ్చేంత వరకు కూడా కనిపించకపోవడంతో బయటకు వచ్చేందుకు కూడా భయపడతున్నారు. ఇటీవల దిత్వా తుపాన్ కారణంగా వర్షాలు జోరందుకుని చెరువులు, కుంటలు నిండడంతో మండలంలో ఒక్కసారిగా చలి తీవ్రత పెరిగింది.

పొగ మంచుతో నిండిన జాతీయ రహదారి

వాడివేడిగా జడ్‌పి సమావేశం

- అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్
- డిఎంహెచ్ఒ తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం
- రైతాంగ సమస్యలపై వాగ్వివాదం
- జగన్‌ను అసెంబ్లీ, డిఆర్‌సికి వచ్చి మాట్లాడమనండి : ఎమ్మెల్యే 'వరద'
- వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలి : ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాడీ వేడీగా సాగింది. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జడ్‌పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి జిల్లాల జడ్‌పి సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తోపాటు, ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డీసిఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్

రైతాంగ సమస్యలపై వాగ్వివాదం

ఆశించిన స్థాయిలో వర్షాలు పడడంతో అన్ని జలాశయాల్లో పూర్తి సామర్థ్యంతో నీరు నిల్వ ఉందన్నారు.ముఖ్యంగా రైతాంగ సమస్యలపై ప్రతిక్ష పార్టీ అధికార పక్షాన్ని ప్రశ్నించింది. రైతులు పండించిన పండటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ ఆదుకోవడం లేదంటూ వైసిపి జడ్‌పిటిసిలు, ఎంపిపిలు వాపోయారు. టిడిపి తరపున ఎంఎల్‌సి రామగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి జోక్యం చేసుకుంటూ వైసిపి హయాంలో రైతులకు చేసింది ఏమీలేదంటూ చెప్పారు. దీంతో వైసిపి, టిడిపి ప్రజా ప్రతినిధుల మధ్య కొంత సేపు వాగ్వివాదం చేటు చేసుకుంది. జడ్‌పి సమావేశంలో తీర్మాణం చేసి ప్రభుత్వానికి పంపించగలమని, అసెంబ్లీలో మాట్లాడితే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అసెంబ్లీకి, డిఆర్‌సి సమావేశాలకు వచ్చేలా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు చూడాలని ఎంఎల్‌ఎ వరదరాజులరెడ్డి వ్యాఖ్యానించారు. అంతదూరం అవసరమం లేదని, ముందుకు ఇక్కడ నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వైసిపి జెడిపిటిసి, ఎంపిటిసిలు సూచించారు. రైతాంగ సమస్యలపై పార్టీలకు అతీతంగా ముందుకు వెళ్లాలన్నారు. రైతాంగ సమస్యలపై తీర్మాణం చేయాలని సభ్యులు కోరారు. అరటి రైతుకు గిట్టబాటు ధర రావడంలేదని వైసిపి సభ్యులు ప్రస్తావించగా పులివెందులలో బానానా ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ఎవరూ ముందుకు రావడం లేదని, దీనికి కారణం వైసిపి నాయకుల బెదిరింపులే కారణమని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. యూరోప్‌లో యుద్ధం కారణంగా అక్కడ కొనగోలు శక్తి తగ్గిపోయి ఎగుమతులు పడిపోయాయని చెప్పారు. జెడ్‌పి చైర్మన్ రామగోవిందరెడ్డి జోక్యం చేసుకుని రైతాంగ సమస్యలపై తీర్మాణం చేసి ప్రభుత్వానికి కలెక్టర్ ద్వారా పంపిస్తామని పేర్కొన్నారు.

డిఎంహెచ్ఒ తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం..

సర్వసభ్య సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు తీరుపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు ఫోన్ చేస్తే తీయండం లేదన్నారు. ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి జోక్యం చేసుకుని ప్రజాప్రతినిధుల ఫోన్ తీయకుంటే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటన్నారు. ఇక్కడ ఉన్న ఎంఎల్‌సిలు,ఎంఎల్ఎలు, జెడ్‌పిటిలు, ఎంపిపిల నంబరు అధికారులు సెల్‌ఫోన్‌లో ఫీడ్ చేసుకోవాలని చెప్పారు. 24 గంటలకు కలెక్టర్ మీటింగ్‌లో ఏ అధికారి ఉండరని, మీటింగ్ పూర్తయిన తరు వాత మాట్లాడాల్సిన బాధ్యత డిఎంహెచ్ఒపై ఉందని హితవు పలికారు. వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వ హించారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

అక్రమాలకు పాల్పడితే వైద్యులను డిస్మిస్ చేస్తామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. వికలాంగుల పింఛన్లు అర్హులకు మాత్రమే అందాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందని పేర్కొన్నారు. వేంపల్లి జెడిపిటిసి రవికుమార్‌రెడ్డి చెప్పినట్లు వికలాంగత్వ శాతం గుర్తించడంలో వైద్యులు అక్రమాలకు పాల్పడితే డిస్మిస్ చేస్తామని హెచ్చరించారు. దళారీల వ్యవస్థ ఉండకూడదని తెలి పారు. ఇలాంటి విషయాలకు ప్రజా ప్రతినిధుల దృష్టికి వస్తే తానకు సమాచారం ఇవ్వాలని కోరారు.వైద్యులు సమయపాలన పాటించేలా చూడాలని ఎంఎల్‌సి రామచంద్రారెడ్డి కోరారు.

సమస్యలు లేవనెత్తుతున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాప్రతినిధులు, అధికా రులు అంకిత భావం, కార్యదీక్షతో ముందడుగు వేసి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. చాలా మండలాల్లో భూగర్భ జలాలు కూడా సంతప్తి కరంగా ఉన్నాయన్నారు. మరో రెండు కార్లు పంటల సాగుకు కూడా అవసరమైన జలాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మన జిల్లాలో కేవలం ఎగుమతులకు మాత్రమే ఉపయోగపడే కెపి ఉల్లి రకం పంటను ఈ సారి అధికంగా పండించారని చెప్పారు. బంగ్లాదేశ్, సౌత్ ఈస్ట్ దేశాలకు కొన్ని విదేశాంగ సమస్యల కారణంగా ఎగుమతులు ఆగిపోయాయని పేర్కొన్నారు. కెపి రకం అధిక దిగుబడిని నిల్వచేసే కాకపోవడంతో కొంతమేర రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని దాదాపు 14 వేల ఎకరాలు ఉల్లిరైతులకు ఇన్ పుట్ సబ్సిడీని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దష్టిసారించి రైతులను ఆదుకోనుందన్నారు. అవసరం లేనిచోట్ల ప్రధాన రాష్ట్ర, జాతీయ రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం తీర్మాణాలు చేశారు. వాటిలో గిట్టుబాటు ధర లేక నష్టపోయిన ఉల్లి, అరటి రైతులను ఆదుకునేందుకు, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులను భర్తీ చేసేందుకు ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను వైఎస్ఆర్ కడప జిల్లాలోనే కొనసాగించాలనే మెజారిటీ సభ్యుల ప్రతిపాదనలను సర్వసభ్య సమావేశం ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని జడ్‌పి చైర్మన్ తెలిపారు. సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

కడప ఉక్కు.. శంకుస్థాపనలకే పరిమితమా?

ప్రజలను మోసగిస్తున్న ప్రభుత్వాలు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-జమ్మలమడుగు

కడప ఉక్కు పరిశ్రమ ప్రహరీకే పరిమితమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం సున్నపురాళ్లపల్లి, పెద్దదండ్లూరు గ్రామాల మధ్య జెఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో వేసిన ఉక్కు పరిశ్రమ శిలాఫలకాను సందర్శించారు. అనంతరం స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ ప్రాంత్రాన్ని పరిశీలిస్తే ప్రహరీ తప్ప ఏమీ నిర్మించలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం పనులను వేగవంతంగా చేయాలని చెప్పడం తప్ప చేసేది ఏం లేదన్నారు. రాష్ట్ర విభజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వమే నిర్మించాల్సిన ఉక్కు పరిశ్రమను ఇన్నాళ్లపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రజలను, జిల్లా ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయన్నారు. జెఎస్‌డబ్ల్యూ నిర్మిస్తుందని చెప్పి అది కూడా నిర్మించలేని పరిస్థితిలో ఉందన్నారు. రైతులు దాన్యం ఆర పోసు కోవడానికి మాత్రమే ఉపయోగపడుతుందని పరిశ్రమ నిర్మించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఆరు నెలల నుంచి యువతకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాటలు తప్ప పని చేసింది లేదన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మాయలో నుంచి రాష్ట్ర ప్రభుత్వం బయటికి వచ్చి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ధర లేక ధాన్యం రోడ్లపై ఆరబోసుకోవడం జరిగిందన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ ఆచరణలో విఫలమయ్యారన్నారు. జిల్లాలో అరటి, పత్తి, శనగ ఇతర పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. అరటి, పత్తి ధరలు దారుణంగా పడిపోయాయన్నారు. హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమను మారుస్తామని చెప్పి హబ్బులకు ఆత్మహత్యల్లాగా మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులు రూ.లక్ష కోట్లు నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం పల్లెలను వల్లకాడులా మారుస్తున్నారని, కార్పొరేట్ కనుసనల్లో పనులు జరుగుతున్నాయన్నారు. విజన్ 2047 చెబుతూ ఈ ఐదు సంవత్సరాల పాలనా కాలానికి చరమగీతం పాడుతున్నారన్నారు. ఎప్పుడో ఉన్న సంవత్సరాన్ని ముందుచూపి ప్రస్తుతం ఉన్న సమయాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలన్నారు. కేంద్రం ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమలు నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, రామ్మోహన్, అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు సత్యం, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి ముంతాజ్, సిపిఎం జమ్మలమడుగు పట్టణ కార్యదర్శి ఏసుదాసు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల శివనా రాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఉపాధ్యక్షులు వినయ్, డివైఎఫ్ఐ జమ్మలమడుగు ఉపాధ్యక్షులు సుభహన్, పట్టణ సహాయ కార్యదర్శి మహేష్, సిపిఎం నాయకులు కొండయ్య, లక్ష్మీనారాయణ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

హామీలను విస్మరించిన పాలకులు

- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారురావు

కడప నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు

ప్రజాశక్తి - కడప

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పాలకులు విస్మరించారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు ధ్వజమెత్తారు. శనివారం కడప నగరంలోని హరిత హోటల్ సమావేశ మందిరంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర 9వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం ఏమీ లేదన్నారు. బరితెగించి కార్పొరేట్ సంస్థలకు సంపద అంత దోచిపెడుతున్నారన్నారు. సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాటాలే మార్గమన్నారు. సామాజికంగా అణిచివేతకు గురైన అన్ని వర్గాల ప్రజల కోసం, కార్మికుల కోసం, ఉద్యోగుల కోసం, విద్యార్థుల సమస్యల కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో బిజెపి, ఎన్‌డిఎ కూటమి పాలన సాగుతుందన్నారు. కార్పొరేట్ దోపిడికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలన ప్రజల జీవితాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం, విధ్వంసం చేస్తుందన్నారు. వామపక్ష ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. బానిసత్వపు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. యావత్ కార్మిక వర్గాన్ని అణచివేసే విధంగా నాలుగు నల్ల చట్టాలు తీసుకువచ్చారన్నారు. హక్కులు కాలరాయపడ్డాయని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే బలమైన వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2014లో కడపలో ఉక్కు పరిశ్రమకు అప్పటి పాలకులు శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పటివరకు ఉక్కు పరిశ్రమకు పునాది రాయి పడలేదన్నారు. పౌర హక్కులను, ప్రజల, రైతుల, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్మాద చర్యలు, మతోన్మాదం పెరిగే ప్రమాదం ఉందన్నారు. వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని పెంచి బలమైన వామపక్ష ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఆదిశగా వామపక్ష పార్టీలు ప్రయత్నం చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా అందరిని ఐక్యం చేసి పోరాటాలు సాగించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పొలిట్ బ్యూరో సభ్యులు భట్టాచార్య, శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్, మూర్తి, రాష్ట్ర నాయకులు హరినాథ్, జనార్ధన్, అర్జునరావు, రాందేవ్, సన్యాసిరావు, వాసుదేవరావు, గొడుగు సత్యనారాయణ, అప్పలరాజు, కళావతి, ఉదయ్ కుమార్, సిపిఐ ఎంఎల్ జిల్లా అధ్యక్షులు బందెల ఓబయ్య, అన్ని జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు కడప నగరంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మినరసయ్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: సీజనల్ వ్యాధుల నియంత్రణపై వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఒ డాక్టర్ లక్ష్మినరసయ్య అన్నారు. శనివారం సిటిఎం పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది పనితీరుపై అరా తీశారు. ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలను తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ డెంగీ, వైరల్ ఫీవర్, మలేరియా, ఇతర సంక్రమణ వ్యాధుల నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామ ప్రజల్లో జ్వరం, దగ్గు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయాలన్నారు. నీటి నిల్వలను శుభ్రంగా ఉంచడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం వంటి విషయాలపై ప్రజలకు చైతన్యం కల్పించాలన్నారు. ఎఎన్ఎం, సిహెచ్ఒలు, ఆశాలు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కృపాలత, వైద్య సిబ్బంది రామచంద్ర, ప్రభాకర్, రమాదేవి, హకీమ్, ఆనంద్ పాల్గొన్నారు.

పోలి చెరువుకు జలహారతి

ప్రజాశక్తి-రాజంపేట: తుపాన్ ప్రభావంతో నిండడంతో పోలి చెరువుకు శనివారం నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయడు ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్‌రాజు జలహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంతో, సస్యశ్యామలంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఇ మధు, ఎఎంసి చైర్మన్ గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, వైస్ చైర్మన్ చంగల్ రాయుడు, టిడిపి మండల రూరల్ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, నీటి సంఘం మాజీ చైర్మన్ కొవ్వూరు సుబ్బయ్య నాయుడు, వైస్ చైర్మన్ పసుపులేటి పెంచలయ్య, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, మండల క్లస్టర్ ఇన్‌చార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మదనపల్లి జిల్లా ఏర్పాటు చారిత్రాత్మక అధ్యాయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం మదనపల్లె జిల్లా సాధనకై శ్రమించిన ఉద్యమకారులను ఎపిఎస్ఆర్‌టిసి 1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మదనపల్లి జిల్లా ఏర్పాటుకై జరిగిన ఉద్యమం, ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి కూటమి ప్రభుత్వం మదనపల్లెని 27వ జిల్లాగా ప్రకటించిందన్నారు. ఇక్కడి ప్రజల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఎంతోమంది మహనీయులు,మహానుభావులు నడయాడిన నేల మదనపల్లె అని కొనియాడారు. అసెంబ్లీలో గళం వినిపించి జిల్లా ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యేకు నియోజకవర్గం ప్రజల తరపున హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇయు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.కుమార్, జిల్లా అధ్యక్షుడు సిఎ బాబు, డిపో అధ్యక్షుడు పూల శ్రీనివాసులు, సెక్రటరీ ఎస్.కె.హుస్సేన్, బిసిఎస్ నాయక్, ఎన్.కుమార్, సురేష్, డిపో-1 జాయింట్ సెక్రటరీ మధు, గ్యారేజీ సెక్రటరీ జాఫర్, నాగరాజ, టిడిపి నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్, బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, గృహ నిర్మాణ సహకార సంఘం రెడ్డి షంషీర్ పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : మంత్రి

మహిళకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

పేదలకు వరం సిఎం సహాయ నిధి అని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం పట్టణంలోనే మంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 55 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.49,44,687 విలువైన చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రూ.7.30 కోట్ల రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారని చెప్పారు. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు .చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నాను. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాధర్‌బాష, పి.మదన్‌మోహన్‌రెడ్డి, గండికోట సుధాకర, మదన పాల్గొన్నారు. **డెంటల్ కేర్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి..** పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన డాక్టర్ రత్నమ్స్ డెంటల్ కేర్, ఫేషియల్ కాస్మోటిక్స్ ఆస్పత్రిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమానికి శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించి మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, మిన్నంరెడ్డి మౌర్యారెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి,ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్,టిడిపి నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి, పి.మదన్ మోహన్ రెడ్డి, పోల్ రెడ్డి సుబ్బారెడ్డి, దేవేంద్రారెడ్డి, జయరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక కమిషన్‌తో బిసి కులగణన చేపట్టాలి

- బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక కమిషన్ ద్వారా బిసి కులగణన నిర్వహించాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు డిమాండ్ చేశారు. శనివారం బహుజనసేన ఆధ్వర్యంలో స్థానిక అక్షయ ఫంక్షన్ హాల్‌లో బిసి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బిసి వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ కాక కాలెల్కర్, డిపి మండల్, మురళీధర్ రావు కమిషన్ సిఫార్సులు 52 శాతం పైగా బిసిలకు వాటా రావాలని ముందుగానే రిపోర్ట్స్ ఉన్నా ఇంతవరకు అమలు జరగకపోవడం రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని పక్క రాష్ట్రాల తెగింపు చూసి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు. ఏపిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోపు బిసి కులగణన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు డివి రమణ, రెడ్డిబాబు, బడిగించల చంద్రమౌళి, సయ్యద్, నాగరాజు, మల్లిక, ముత్తారాశి హరికృష్ణ, గంపల గంగరాజు, శివకుమార్, సుబ్బు, కృష్ణయ్య, రమేష్ యాదవ్, రమణ, మేరీ శ్రీదేవి, అబ్రహం, మాథ్యూ హేడెన్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రం కోసం నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-రాజంపేట: రాజంపేట కేంద్రంగా అన్నమయ్య జిల్లా సాధన కోసం జెఎసి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం సమీపంలో శనివారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించి అనంతరం రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రి రవి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు రాజంపేట పట్ల వివక్ష చూపకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ నల్లబో తుల ఈశ్వరయ్య, కాకతీయ విద్యా సంస్థల అధినేత పోలా రమణారెడ్డి, జ్యోతి కృష్ణ రిలే నిరాహార దీక్షలకు తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్, మధుసూదన్ చౌదరి, రఘుపతి నాయుడు, నాయిని గోపి, లోకేష్, కలికిరి కృష్ణయ్య, మావిళ్ళ రవి పాల్గొన్నారు.

పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

ప్రజాశక్తి - రాయచోటి: విద్యార్థులు ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం కౌశల్ జిల్లా స్థాయి విజేతల బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని జిల్లా కో-ఆర్డినేటర్ మధుమతి నిర్వహించారు. కవిజేతలకు మొదటి బహుమతికి రూ.1500 నగదును, ద్వితీయ బహుమతికి రూ.వెయ్యి నగదుతో పాటు మెమోంటో, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైరాబాను, జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, జిసిడిఒ సుమతి, ఉపాధ్యాయ సంఘం నాయకులు హరిబాబు పాల్గొన్నారు.

బిటి కళాశాల భవనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

మదనపల్లె జిల్లా ఏర్పాటుకు రంగం సిద్ధం

- భవనాలను పరిశీలించిన కలెక్టర్ నిషాంత్ కుమార్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి జిల్లా ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణితో కలసి కలెక్టర్ మదనపల్లి బిటి కళాశాల, జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ భవనాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లె జిల్లాను ప్రకటించిన నేపథ్యంలో కొత్త కలెక్టరేట్, ఎస్‌పి కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను ఈ నెలాఖరులోపు ఏర్పాటు చేసి జనవరి 1వ తేదీ నుంచి మదనపల్లి జిల్లా కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్, తహశీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి, ఎలక్షన్ డిటి రాఘవ, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు వైజాగ్‌లో ఐదురోజుల పాటు జరగబోయే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.చంద్రశేఖర్, ఎ.రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం రాయచోటిలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి అమలుచేయాలని చూస్తున్న లేబర్ కోడ్స్ వల్ల ఆధునిక బానిసలుగా మార్చే విధంగా బిజెపి కార్మిక చట్టాలలో మార్పులు చేసిందని పేర్కొన్నారు. ఆ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేయకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచటం దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమోదం తెలిపిందన్నారు. కనీస వేతనాలు జీతాలు పెంచాలని కార్మికులు, స్కీం వర్కర్లుకోరుతూ ఉంటే, పెంచకపోగా, కార్మికుల పని గంటలు పెంచడంతో, వేతనాలు తగ్గిపోయాయన్నారు. కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలేవి మనగడలో లేవని హెచ్చరించారు.

రాజంపేట : ఈ నెల 31వ తేదీన నిర్వహించే చలో విశాఖ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి.రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్ ఎం.రమణ పాల్గొన్నారు.

భోజనాన్ని వడిస్తున్న సుధాకర్

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీలో బైరగుట్ట వద్ద శ్రీఆంజనేయస్వామి గుడి వద్ద 400మంది పేదలకు అన్నదానం చేసినట్లు మాధురి స్కూల్ కరస్పాండెంట్ రేవన సుధాకర్ తెలిపారు. తన కుమార్తె మాధురి జన్మదిన సందర్భంగా పేదల కడుపునింపాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మండలంలో ఉన్న ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం కలిగించిందన్నారు. వకళాశాల అధ్యాపకులు ఓబులేష్, మాధురి స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అల్పాహారం పంపిణీ

రాజంపేట : టిడిపి అధికార ప్రతినిధి ఇడిమిడికల కుమార్ తన తండ్రి 40వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం పట్టణంలో పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏడాది తన తండ్రి జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు సంజీవరావు, బంధువులు, అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐలు బాధ్యతల స్వీకరణ

- నిమ్మనపల్లి ఎస్ఐగా విష్ణు నారాయణ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

బాధ్యతలు స్వీకరిస్తున్న విష్ణునారాయణ

నిమ్మనపల్లి నూతన ఎస్ఐగా ఎం.విష్ణు నారాయణ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సి.తిప్పేస్వామి సైబర్ క్రైమ్ వింగ్-2కు బదిలీ కాగా, విఆర్ నుంచి వచ్చిన ఎం.విష్ణు నారాయణ నిమ్మనపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు- పోలీసులు మధ్య సత్సంబంధాలు ఉండాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విజువల్ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టంగా అమలు పరుస్తానన్నారు. మండల పరిధిలో జరుగుతున్న నాటుసారా తయారీ, విక్రయాలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించటానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐకు టిడిపి, జనసేన నాయకులు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

రామాపురం ఎస్ఐగా శివకుమార్

రామాపురం: రామాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బి.ఎం శివకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. వెంకట సుధాకర్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో శివకుమార్ ఆయన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి అర్బన్2 స్టేషన్‌లో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదంతో అణచివేస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణవిషయంలో మండల ప్రజానీకం ప్రజా ప్రతినిధులు ప్రముఖులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. బదిలీపై వెళ్లిన వెంకట సుధాకర్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మధిరేవుల రమేష్‌రెడ్డి, నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

పుల్లంపేట ఎస్ఐగా చిన్న రెడ్డప్ప

పుల్లంపేట : పుల్లంపేట నూతన ఎస్ఐగా చిన్న రెడ్డప్ప బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కె.వి పల్లెలో బాధ్యతలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో శాంతి భద్రతలపై దృష్టి సారిస్తానని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని అన్నారు.

ఎస్ఐకు సన్మానం

ప్రజాశక్తి-సుండుపల్లి : సుండుపల్లి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన హుస్సేన్‌ను దళిత సంఘాల ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి దుశ్శాలువాతో సన్మానిం చారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నాయకులు పేద వర్గాలకు దళిత గిరిజన మైనార్టీ వర్గాలైన సమన్వయ న్యాయం చేయాలని అలాంటప్పుడే మండలంలో శాంతి భద్రతలు ఉంటాయని ఆయన కోరారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ పేద వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడానికి ఎప్పుడు ముందు ఉంటానని చెప్పారు. గతంలో కూడా ఇక్కడ ఎన్నికల సమయంలో పని చేసినప్పుడు ఎలాంటి సంఘటనలు జరగ కుండా శాంతి భద్రతల పైన కట్టుదిట్టంగా చేయడం జరిగిందన్నారు. మండలాన్ని శాంతి భద్రతలు కాపా డుతామన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల సమైక్య మండల అధ్యక్షులు బండి సుబ్బరామయ్య, కె.వి రమణయ్య, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్రీసౌమ్యనాథ సేవా ట్రస్టుకు రూ.75 వేలు వితరణ

ప్రజాశక్తి-నందలూరు : ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవా ట్రస్ట్ శాశ్వత అన్నదాన పథకానికి యద్దల వెంకట నోక్షిత్ పేరు పైన యద్దల విజయ భాస్కర్ కుమారుడు యద్దల శాంతి స్వరూప్ , కోడలు షర్మిల రూ.75వేలు అన్నదాన సేవా ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్నకు అందించారు. ఈ సందర్భంగా చక్రాల రామసుబ్బన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రస్తుతం రెండు రోజులపాటు రుచికరమైన భోజనాన్ని శ్రీ సౌమ్యనాథ స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో నిత్యాన్న భోజన పథకానికి ప్రణాళికలు రూపొందిస్తు న్నామని చెప్పారు. కార్యక్రమంలో సౌమ్యనాథ సేవ ట్రస్ట్ చైర్మన్ యద్దల సుబ్బరాయుడు, ట్రస్టుసభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, చక్రాల సాయినాథ్, వంశీకృష్ణ, పెంచలయ్య, వరదయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డిప్యూటీ ఎంపిడిఒ

ప్రజాశక్తి- కలకడ : పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిని కలకడ మండల డిప్యూటీ ఎంపిడిఒ చక్రపాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే తన సొంత స్వగ్రామమైన నగిరిపల్లెలోఎమ్మెల్యేను కలిసిన దుశ్శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించినట్టు తెలిపారు. వాల్మీకిపురం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ, పదోన్నతి పై కలకడ డిప్యూటీ ఎంఎడిఒగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ప్రభాకర్‌నాయుడు, నాయకులు శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ చక్రపాణి

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

పీలేరు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక బెంగళూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద, అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, బాస్ ప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కు జోహార్లు చెబుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపారమైన తన జ్ఞాన సంపదతో పాటు తన సర్వస్వాన్ని దేశం కోసమే అంకితం చేసిన అంబేద్కర్ కంటే గొప్ప దేశభక్తుడు మరొకరు ఉండరని, ఆయన దేశానికి చిరస్మరణీయమైన సేవలు అందించారన్నారు. బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశంలో పుట్టడం, ఈ నేల చేసుకున్న అదృష్టమన్నారు. కులాలు, మతాలు, భిన్న సంస్కృతులు, విభిన్న ఆచారాలతో ముక్కలైన దేశాన్ని, ఐక్యం చేసే అద్భుతమైన రాజ్యాంగాని అందించారన్నారు. కార్యక్రమంలో బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, కోశాధికారి నీరుగట్టి రమణ, ప్రధానో పాధ్యాయులు గంపల శ్రీనప్ప, కరాటే శ్రీనివాసులు బాస్, విసికె నాయకులు మంచూరి మారెప్ప, వై.గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేశారు. **పీలేరు:** అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున పీలేరులో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు కె. మురగేష్, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కె.నరసింహులు, ప్రజా సేవాసంఘం నాయకులు మచ్చా రెడ్డెయ్య, బిసి నాయకులు చక్కెర వెంకటరమణ పాల్గొన్నారు. **రాయచోటి :** రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషి వేల కట్టలేమని రాయచోటి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ధనుంజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రెడ్డిబాషా అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ హాల్ గంటలకు న్యాయవాదులందరూ వర్ధంతి కార్యక్రమాన్ని జరిపారు **చనిపోయిన న్యాయవాదులకు ఘన నివాళి..** రాయచోటి బార్ అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండి ఇప్పటివరకు చనిపోయిన న్యాయవాదులు జలీల్‌సాబ్, వెంకట్‌రాజు, యోహాన్, ఎస్ఎండి బాషా, జక్రీబాషా, పార్థసారథి, లోకబాంధవ, ఎం.కే శివప్రసాద్, రామకృష్ణారెడ్డి తదితరుల ఫోటోలు తో కూడిన పటాలను భారత న్యాయవాదుల సంఘం రాయచోటి బార్ అసోసియేషన్ కు డొనేట్ చేయగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇప్పటివరకు చనిపోయిన న్యాయవాదులు అందరికీ న్యాయవాదులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భారత్ న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆనందకుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు. **ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో..** పజా సంఘాల నాయకులు అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది టి.ఈశ్వర్, ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు, ఎపిసిఎల్‌సి జిల్లా నాయకులు పి.రెడ్డయ్య, సిపిఎం నాయకులు సుధీర్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు విశ్వనాథ నాయక్, రజక సంఘం నాయకులు శ్రీనివాసులుపాల్గొన్నారు. **సుండుపల్లి:** స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రజాల సంఘాల నాయకుడు బండి సుబ్బరామయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు రామచంద్ర, గిరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **బి.కొత్తకోట** .అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేద్దామని బాస్ జిల్లా కార్యదర్శి సింగన్న, మాల మహానాడు నాయకులు పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. జ్యోతి చౌక్ నందు ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ గోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ గంగాధర్ ,బాస్ నాయకులు సింగన్న, సచిన్, పలక వెంకటేష్, కొగర మాధవ,గణేష్, శ్రీనాథ్,సి.వెంకటేష్ పాల్గొన్నారు. **కలికిరి:** రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధి హరి, మాల మహానాడు నాయకులు యేసురాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్ టి రమణ, కలికిరి మండల అధ్యక్షుడు సతీష్, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షురాలు గీతాంజలి,సహదేవయ్య, గిరి, హరి, ఎం.సహదేవయ్య, సురేష్, జవహర్, అంకయ్య, విశ్వనాథ, శ్రీను పాల్గొన్నారు. **గాలివీడు:** మండలం లోని చుక్కా మాలపల్లెలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చుక్క మాలపల్లె గ్రామవాసులు అరవదాసరి. నరహరి, చిన్న రమణయ్య, గంగులయ్య, నాగవేణి, చుక్క. జయమ్మ, సుండుపల్లె పాల్గొన్నారు. **గుర్రంకొండ :** అంబేద్కర్ వర్ధంతిని మండలంలోని టి.రాజుపల్లి పంచాయతీలో కౌవులు రైతు జిల్లా కార్యదర్శి బి.రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత దేశంలో ఎందరో ప్రజల హక్కుల కోసం, ఎన్నో వర్గాల అత్మగౌరవం కోసం నిరంతరం పోరాటం చేసిన గోప్ప మానవతా వాదని కొనియాడారు. కార్యక్రమంలో టిరాచపల్లి స్టోర్ డీలర్ భాస్కర్‌రెడ్డి, సురేంద్ర, భాస్కర, చిన్ని, రవణమ్మ, అంజి కాలనీవాసులు గ్రామస్తులు పాల్గొన్నారు. **కలకడ:** అణగారిన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండికోట వెంకటేశ్ కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ కలకడ మండల అధ్యక్షులు వంగిమల్ల హరినాధ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు డాక్టర్ రమణ ఆధ్వర్యంలో కలకడ బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరిబాయి, ఎంపిడిఒ భానుప్రసాద్, మాల మహానాడు ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు మాల మహానాడు నాయకులు, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ కలకడ మండల అధ్యక్షులు మల్ల హరినాధ, పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఫక్రుద్దీన్ సాహెబ్, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు, అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రెటరీ వీరనాల మాణిక్యం ఆధ్వర్యంలో దళిత సంఘ నాయకులు ఆయనకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు బేతాని సుధాకర్, భరత్, ఎర్రయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వెలిగల్లు నుంచి రూ.350 కోట్లతో తాగునీటి సౌకర్యం
- రూ.30 కోట్లతో కాలువల ఆధునికీకరణకు ప్రతిపాదనలు
- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా క్రీడా యువజనశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నాడు. శనివారం మండల కేంద్రానికి సమీపంలోని వెలిగల్లు ప్రాజెక్టులో చేపల వదిలే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర రైతాం గాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడంతో పాటు పంచ సూత్రాలతో లాభసాటి వ్యవసా యాన్ని ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నారన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి, భూసారాన్ని బట్టి ఎలాంటి పంటలను సాగు చేయాలో ముందుగానే రైతులకు తెలియచేసి తద్వారా అధిక దిగుబడి వచ్చే పంటల ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని మొదటిసారిగా జల్‌జీవన్ మెషిన్ ద్వారా రూ.350 కోట్లతో వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, సంబేపల్లి, రాయచోటి రూరల్, చిన్నమండెం మండలాలకు తాగునీరు అందించడానికి టెండర్లు కూడా పూర్తయినాయని త్వరలోని పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే 16 నెలల కాలంలోని జల్ జీవన్ పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. వైసిపి నాయకుల నిర్లక్ష్యంతో మంజూరైన మోడల్ స్కూల్‌ను కూడా కట్టించలేకపోయారని తద్వారా ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలతో వారు ఆడుకున్నారని తెలిపారు. త్వరలోనే మండలానికి మోడల్ హై స్కూల్‌ను మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలతోపాటు, గృహాలను మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ సమస్యలను పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి. లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారులు సుస్మిత, సుబ్బనరసయ్య, మోహన, విలేజ్ ఫిషర్ మాన్ రామాంజలు నాయక్, ఆవుల వెంకటరమణారెడ్డి, మందపాటి రవీంద్రబాబు, మాజీసర్పంచ్ బికె. మహామ్మద్రియాజ్, అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విద్యకు అధిక ప్రాధాన్యత

చిన్నమండెం : మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ ను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు.

కూరగాయల సంత భవనాల నిర్మాణానికి భూమిపూజ

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో రైతులు పండించిన పంటలు సజావుగా గిట్టుబాటు ధరకు అమ్ముకోవడానికి ఇబ్బందులు లేకుండా రూ.20లక్షల నిధులతో చిన్నమండెం మార్కెట్ భవన నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి హరితమ్మతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూగిరెడ్డప్ప నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

న్యుమోనియాపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

న్యుమోనియాపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కలికిరి : న్యుమోనియా వ్యాధిపై చిన్నపిల్లల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ అన్నారు. డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కలికిరి-1 లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమంలో తల్లులకు న్యూమోనియా వ్యాధిపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో జరుగుచున్న మరణాలకు ప్రధాన కారణం న్యూమోనియా అని ఈ వ్యాధి గురించి సమాజం లోని తల్లులందరికి అవగా హన కల్పించడానికి ప్రభుత్వం నవంబర్ 17నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు సాన్స్ అనే కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. న్యూమోనియా ఊపిరి తిత్తులలో వచ్చే ఇన్ఫెక్షన్ అని, దీనివల్ల గాలి చుట్లు వాపు కలిగి అందులో ద్రవం చేరడం జరుగుతుందన్నారు. ఇది ఒకటి లేక రెండు ఊపిరితిత్తులలో జరగవచ్చునని, చిన్న పిల్లలలో న్యూమోనియా ప్రమాదకరం ప్రాణాపాయం కలిగించవచ్చని తెలిపారు. న్యూమోనియా లక్షణాలు జ్వరం, అతివేగంగా శ్వాస తీసుకోవడం, లేదా ఊపిరి ఆడటం లో ఇబ్బంది, ఆకలి లేక పోవడం, ఫిట్స్ కనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తీసుకుని రావాలని సూచించారు. పిల్లలలో న్యూమోనియా రావడానికి ప్రమాద కారకాలు తల్లిపాలు సరిగ్గా పట్టించక పోవడం, చేతుల శుభ్రత పాటించక పోవడం, తక్కువ బరువుతో జన్మించడం, వాయు కాలుష్యం, పోషకాహార లోపం, ఎక్కువ చలి గాలికి తిరగడం వలన వస్తుందన్నారు. ఆరు నెలల అనంతరం అనుబంధ పోస్టికాహారం ఇవ్వడం, షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం, ఇంటి లోపల కాలుష్యం తగ్గించు కోవడం చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు వంటివి ఇవ్వరాదన్నారు. చల్లగాలికి పిల్లలను ఆరు బయట తిప్పరాదని, సకాలంలో వైద్య సహాయం అందించాలని కరపత్రాలు పంపిణీ చేసారు. కార్యక్రమం ఎఎన్ఎం మాదవి, ఉష, అంగన్వాడీ టీచర్స్ ప్రసన్న, సూర్యకల, ఖాదర్ బి, ఆశాకార్యకర్తలు జ్యోతి, నాగవేణి, లక్ష్మి దేవి, అంగన్వాడీ ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి మాజీ ఎంపిటిసి సస్పెన్షన్

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని తూముకుంట మాజీ ఎంపిటిసి మలయాళం పాపాసాహెబ్‌ను పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సస్పెండ్ చేస్తున్నట్లు మండల టిడిపి నాయకుడు హేమ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తూముకుంట గ్రామస్తులు ఫిర్యాదు మేరకు అతను చేసిన అభియోగాలపైన విచారణకు మూడు సంద ర్భాలలో పార్టీ వివరణ కోరిన కూడా అతను ఇవ్వకపోవడం, మసీ దులో వక్ఫ్‌బోర్డులో నగదులో అవకతవకలు, ముతవల్లిగా ఉంటూ పార్టీకి నష్టం కలిగేలా వ్యవహరించడంతో పార్టీ నుంచి తొలగి స్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అతని పైన రూ.70లక్షలకు పైగా అవినీతికి ఆరోపణలు ఉన్నాయన్నారు. మహమ్మదీయ కమిటీ నుంచి అతడిని తొలగించి కేసు నమోదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకొని కాజేసిన నగదును వసూలు చేయాలని గ్రామ ప్రజలు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బికె.మహమ్మద్ రియాజ్, శ్రీని వాసరాజు, మాజీ ఎంపిటిసి కొర్లకుంట ప్రభాకర్‌రెడ్డి, వెలుగల్లు టిఎన్ఎస్ మహబూబ్‌బాషా, తూముకుంట భద్రప్ప నాయుడు, శేషారెడ్డి, లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లికార్జున, కదిరప్పనాయుడు, ఈశ్వర్‌రెడ్డి, వెంకటాద్రినాయుడు, కుడుముల రమణారెడ్డి, వీర రాఘవులు, అక్బర్ బాషా, సూరిబాబు, మహేష్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి దంపతులు

లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి-రాజంపేట

మండల పరిధిలోని భువనగిరిపల్లిలో వెలసిన అతిపురాతన పుణ్యక్షేత్రం లక్ష్మి నరసింహస్వామిని శనివారం హైకోర్టు జడ్జి కె.శ్రీనివాసులురెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు వారికీ పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు హైకోర్టు జడ్జి గోత్రనామాలతో అర్చన, అభిషేకం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు వారిని స్వామివారి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి దర్శనం తర్వాత ఆలయ నిర్మాణ విశేషాలను జడ్జి వేద పండితులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఈ భువనగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి గుడి పురాతన పుణ్యక్షేత్రమన్నారు. ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవటం చాలా సంతోషంగాను, అదృష్టంగాను భావిస్తున్నానన్నారు. మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్ అన్ని ఏర్పాట్లు చేశారు. భారత్ అసోసియేషన్ అధ్యక్షులు పి.హనుమంత్ నాయుడు, సభ్యులు హైకోర్టు జడ్జిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సియామిని, సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన, సీనియర్ సివిల్ జడ్జి సి.టికేశవ, జూనియర్ సివిల్ జడ్జి పి.రాజన్ ఉదయ్‌ప్రకాష్, తహశీల్దార్ పీర్మున్ని,ఎసిఐ నాగార్జున, ఆలయధర్మకర్తల మండలి పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను చేయాలని నినాదంతో స్థానిక టోల్గేట్ దగ్గర నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కెవిఎస్‌యుఎఫ్ అధ్యక్షుడు బండారు మల్లికార్జునఆధ్వర్యంలో ఈ ర్యాలీకి అందరూ మద్దతు తెలుపుతూ రైల్వే కోడూరు తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హస్తి భరత్ కుమార్ రాజు, మండలకన్వీనర్ శివారెడ్డి,సెక్రటరీ జెట్టి హరీష్ కుమార్, హేమంత్ కుమార్, శ్రీధర్, కిరణ్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎడిఎ

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బి. కొత్తకోట

సామాజిక తనిఖీలలో భాగంగా శనివారం బి.కొత్తకోటలోని పలు ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలలో పీలేరు ఎడిఎ రమణారావు, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధం గా నిషేధిత మందులు, ఎరువులు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణదారులు ప్రతి ఒక్కరూ ఎరువులు, క్రిమిసంహారక మందులు అధిక ధరలకు విక్రయించినా, నిషేధిత బయో మందులు, ఎరు వులు విక్రయాలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ము ఖ్యంగా దుకాణదారులు కొనుగోలు, అమ్మకాలు, ప్రస్తుత నిల్వ, రిజిష్టర్లలో కచ్చి తంగా పొందుపరచాలని, ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తే క్రమంగా బిల్లులు కూడా ఇవ్వాలన్నారు. తూకాలలో తేడాలు ఉండరాదని తెలిపారు.రైతన్న మీకో సం కార్యక్రమం ద్వారా అవగాహన పొంది,రైతులు పంట మార్పిడి,ఆరుతడి పంటలు, ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎడిఎ వెంట బి.కొత్తకోట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఉన్నారు.

రోడ్డు అధ్వానం..ప్రయాణం నరకం

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల పరిధిలోని బత్రాజుగారిపల్లి వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికే బురదమయం కావ డంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఈరోడ్డుపై వెళ్లాలంటే జంకుతున్నారు. ముఖ్యంగా ద్విచక్రవా హనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కాలినడకన వెళ్లలేని దుర్భర దుస్థితి నెలకొందని వాపోయారు. అనారోగ్యం బారిన పడిన వారి కోసం అంబులెన్స్ కూడా రాలేని దుస్థితిలో రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజలకు సరైన రోడ్డు లేకుండా ఇబ్బం దులు పడుతున్నప్పటికీ ప్రజా నాయకులు, ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బురదమయమైన రోడ్డును జనసేన నాయకుడు రామ శ్రీనివాస్ పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు.

బురదమయంగా ఉన్న రోడ్డు

క్రైం కార్నర్

లారీ డ్రైవర్‌పై దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

జార్ఖండ్ నుంచి మదనపల్లె వారపు సంతకు ఎర్రగడ్డలు తీసుకువచ్చిన లారీ డ్రైవర్ అంజాద్‌పై మండి నిర్వాహకుడు మసూద్ దాడి చేశాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె పట్టణంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న డ్రైవర్‌ల యూనియన్ నాయకులు దాడిని నిరసిస్తూ రెండవ పట్టణ పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. వెంటనే మండి నిర్వాహకుడు మసూద్‌ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కొంతసేపు పోలీసులు డ్రైవర్ల మధ్య గొడవ జరిగి, తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఎట్టికేలకు సిఐ రాజారెడ్డి మండి యజమాని మసూద్‌పై కేసు నమోదు చేస్తానని హామీ ఇవ్వడంతో వివాదం సద్దు మణిగింది.

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజంపేట

బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో శనివారం కలకలం రేపింది. అన్నమాచార్య కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న కనపర్తి కీర్తి (20) బోయినపల్లిలోని తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. తల్లి పనిమీద రాజంపేట పట్టణానికి వెళ్లగా ఇంట్లో ఎవరూ లేరు సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంతో ఇరుగుపొరుగు వారి సమాచారంతో యువతిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేపట్టారు.